


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు





బుధవారం ఫిబ్రవరి 28 2024 పేజీలు : 8


# 'సునీల్' ఎప్పుడూ ప్రజల వైపే ఉంటాడు

- ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించండి. మీతో శభాష్ అనిపించుకుంటా
- గూడూరు లో సునీల్ కుమార్ నితట్టుకోవడం ప్రత్యర్థులకు కష్టమే
- చంద్రబాబును సీఎంను చేసేంతవరకు అవిశ్రాంత పోరాటం
- ప్రజలు నాతోనే ఉన్నారు-గూడూరు లో వచ్చేది తేదేపా ప్రభుత్వమే-
- భవిష్యత్తులో వైసీపీ కనుమరుగయ్యే రోజులు దగ్గరలోనే ఉంది
- గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్

టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా.. రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించండి.. గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ప్రజలతో మమేకమవుతున్నారు. గత నెల రోజులుగా వైసీపీ నుంచి కేడర్ టీడీపీలోకి భారీగా జంపింగ్లు చేస్తున్నారు. పాశం సునీల్ కుమార్ నాయకత్వంలో పనిచేయడంపై భరోసా వ్యక్తం చేస్తున్నారు. అల్టిమేట్గా టీడీపీ-జనసేన పొత్తు నేపథ్యంలో టీడీపీ అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ విజయం నల్లేరుపై నడకే నన్నది పరిశీలకుల అంచనా.

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)





we want CBN

- జగన్ నియంతృత్వాన్ని భరించలేక వైసీపీ నాయకులు పార్టీని వీడుతున్నారు
- త్వరలోనే వైసీపీ మొత్తం ఖాళీ అవడం ఖాయం
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే బాబుకే సాధ్యం : సంధ్యారాణి

## గూడూరు అభివృద్ధి సునీల్ తోనే సాధ్యం

ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక ఏ ముఖ్యమంత్రి చేయ అన్యాయం, అరాచకం, దోపిడీని ఈ నాలుగేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసింది అని చేశారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సతీమణి పాశం సంధ్యారాణి ఆరోపించారు. రాష్ట్రంలోని 5 కోట్ల ప్రజలు తన ప్రభుత్వాన్ని ఛీకొట్టేలా చేసిన ఘనత కూడా వైకాపా కే దక్కిందని, ఎన్నికలు ఎప్పుడు. వచ్చినా జగన్ మోహన్ రెడ్డికి, అతని దిక్కుమాలిన ప్రభు త్వానికి కర్ర కాల్చి వాతపెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు.వ. నాలుగు న్నరేళ్ల జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు... ప్రజల అంతరంగానికి అక్షర రూపం 'ఏపీ 'హేట్స్ జగన్' పుస్తకమని చెప్పుకొచ్చారు.

ప్రజాప్రశ్న
బుధవారం 28 ఫిబ్రవరి 2024

# సునీల్' ఎప్పుడూ ప్రజల వైపే ఉంటాడు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తాను ప్రజల మనిషిని అని "సునీల్ "ఎప్పుడూ ప్రజల వైపే ఉంటాడు అని  సమాజంలో మార్పు రావాలని ప్రజలకు అనిపిస్తే చాలని, తెలుగుదేశం పార్టీ, సునీల్ కుమార్ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని, ఆయన తెలిపారు.జగన్మోహన్రెడ్డి అరాచకాలే భస్మా సుర హస్తంలా వైసీపీని ముంచడం తథ్యమని మాజీ ఎమ్మెల్యే గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ అన్నారు.  చంద్రబాబు నాయుడుకు దైవం అండగా ఉందని, జగనాసురుడిని రాష్ట్రం నుంచి తరిమేయాలని ప్రజలు నిశ్చయించుకున్నారన్నారు. బాబాయి మర్డర్ నుంచి చంద్రబాబు అరెస్టు వరకు ఒకొక్క ఘటన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని పాతాళంలోకి తొక్కే యమపాశం కానున్నాయన్నారు. ఎన్నికల్లో ప్రజలు వైకాపా ప్రభుత్వాన్ని పాతాళంలోకి తొక్కి తెలుగుదేశం పార్టీకి పట్టం కడతారని ఆయన ధీమా వ్యక్తంచేశారు.బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా మంగళవారం కోట మండలం కోట పట్టణం నందు మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి మరియు స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలసి రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రంను నాశనం చేసిందని, తిరిగి మన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుండాలి అంటే చంద్రబాబు నాయుడు రావాలని, ఆయన వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారన్నారు.వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలు విసుగెత్తి పోయారన్నారు.పాదయాత్రలో ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన జగన్ కు భవిష్యత్తులో ప్రజలు తగిన గుణపాటం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కనుమరుగైందన్నారు.ఈ నియంత సీఎం జగన్ మోహన్ రెడ్డి ని ఇంటికి సాగనంపడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెదేపాతో రాష్ట్ర ప్రజలకు మరో కొద్ది రోజుల్లో స్వర్ణయుగం వచ్చి వైసీపీ కోటలు బీటలు అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ ల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధి చాటుకుని అభ్యున్నతి వైపు అడుగులు వేయించే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పాశిం సునీల్ కుమార్ అన్నారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గూడూరు అభివృద్ధి సునీల్ తోనే సాధ్యం

## పాశిం సంధ్యా రాణి

గూడూరు అభివృద్ధి,  మాజీ ఎమ్మెల్యే గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తోనే సాధ్యం అని  సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం జగన్‌రెడ్డి నియం తృత్వాన్ని భరించలేక వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడు తున్నారని, త్వరలోనే వైసీపీ ఖాళీ కావడం ఖాయమని తెలి పారు. అప్పులకుప్పగా మార్చిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్రప్రజలకు అర్థమైందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిఒక్కరిని మోసం చేసిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా చంద్రబాబు నాయుడు ని గూడూరు అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా .గూడూరు పట్టణం మసీద్ వీధి ప్రాంతం నందు స్థానికులు నాజరద్దీన్  ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో  తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న 'మీ బిడ్డ మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించి గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని అవినీతి పాలనకు అంతమొందించాలని ఆమె  ప్రజలకు పిలుపునిచ్చారు.గతంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ గూడూరు పట్టణాన్ని, గూడూరు నియోజకవర్గని ఎంతో అభివృద్ధి  చేశారని, ఆయన ఎల్లప్పుడూ గూడూరు లొనే నివాసం ఉంటూ, మీ ఇంటి బిడ్డగా ఏ సమస్య వచ్చినా వెంటే ఉంటూ ప్రజా సమస్యలు తీరుస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఆయన కుమద్దతుగా  నిలబడి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,దువ్వూరు రవీంద్ర రెడ్డి,యదనపర్తి జనార్దన్ రెడ్డి,నరసింహ నాయుడు,గాయం రమణయ్య,గురవయ్య,అమరయ్య నాయుడు,జహంగీర్, ఉమ్మడి వెంకటేశ్వర్లు,అలిహేస్సేన్,రవికుమార్,మహిళలు గుండాల భారతి,విజయమ్మ,ప్రసూన,లక్ష్మి, టి.రేవతి యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







ప్రజాప్రశ్న
బుధవారం 28 ఫిబ్రవరి 2024

# మా చెరువు కనిపించడం లేదు..ప్లీజ్ వెతికి పెట్టండి సార్!

- తిరుపతిలో విచిత్రమైన కేసు..
- ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు
- 48 గంటల్లో చర్యలు చేపట్టకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక
- అవాక్కయినా పోలీసులు

**తిరుపతిలో విచిత్రమైన మిస్సింగ్ కేసు నమోదైంది. తమ చెరువు కనిపించడం లేదని, తప్పిపోయిందంటూ ఓ వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. చెరువును వెతికిపెట్టాలంటూ ఎమ్మార్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 48 గంటల్లో దీనిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే పోరాటం ఉద్ధృతం చేస్తామంటూ హెచ్చరిస్తున్నారు.**






**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్ ) :** తిరుపతిలో ఇదొక వెరైటీ మిస్సింగ్ కేసు.. పోలీసులే ఈ ఫిర్యాదు చూసి షాక్ అయ్యారు. సాధారణంగా పిల్లలు తప్పిపోయారనో లేదా ఇంట్లో వాళ్లు కనిపించలేదంటూనో పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులు రావటం చూస్తుంటాం. తప్పిపోయిన తమవారిని వెతికిపెట్టాలంటూ వారి కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ గడప తొక్కుతుంటారు. కానీ.. తిరుపతి జిల్లా ఎమ్మార్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విచిత్రమైన ఘటన జరిగింది. చిన్నప్పటి నుంచి తాను చూస్తూ పెరిగిన చెరువు కనిపించడం లేదంటూ ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. మా చెరువు కనిపించడం లేదు.. ప్లీజ్ వెతికిపెట్టండి సార్.. అంటూ పోలీసులను ఆశ్రయించాడు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో సుమారు వంద ఎకరాల చెరువు కనిపించకుండా పోయిందనీ.. వెతికి పెట్టాలంటూ ఏపీ ఓబీసీ ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సోమవారం ఉదయం ఈఎస్ఐ హాస్పిటల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు చెరువు ఎక్కడున్నావ్.. చెరువు మిస్సింగ్ అంటూ ప్లకార్డులు చేతపట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో చెరువు కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మార్ పల్లి పోలీసులు షాక్ అయ్యారు. ఇలాంటి భూమికి సంబంధించి విషయాలు రెవెన్యూ అధికారుల వద్ద తేల్చుకోవాలంటూ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మరోవైపు సుందరీకరణ పేరుతో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కోట్ల రూపాయలు తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) నిధులు ఆ చెరువులో పోశారని సుధాయాదవ్ ఆరోపించారు. గతంలో పేరూరు చెరువు, స్వర్ణముఖి నుంచి కాలువలు ద్వారా తుమ్మలగుంట చెరువుకు నీళ్లు వచ్చేవని అన్నారు. తుమ్మల గుంట చెరువు కారణంగా ఆ చుట్టుపక్కల సుమారు180 ఎకరాల ఆయకట్టుతో పొలాలు పచ్చగా, గ్రామాలు పుష్కలంగా ఉండేవన్నారు. అయితే ప్రస్తుతం చెరువులోకి నీళ్లు వచ్చే మార్గం లేకుండా పోయిందని సుధాయాదవ్ విమర్శించారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయి చుట్టుపక్కల గ్రామాల్లో తాగునీటికి కూడా ఇబ్బందులు వస్తున్నాయని ఆరోపించారు. వరదలు వస్తే ఆ నీరంతా తిరుపతిని ముంచెత్తుతోందన్న సుధాయాదవ్.. తుమ్మలగుంట చెరువు విషయంలో ఇటీవలే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చర్యలు తీసుకోవాలని సూచించిందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కనిపించకుండా పోయిన తుమ్మల గుంట చెరువును వెతికిపెట్టమని పోలీసులను, ఆర్డీవోను కోరినట్లు సుధాయాదవ్ చెప్పారు. తమ ఫిర్యాదుపై 48 గంటల్లోగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# పాలీసెట్ ప్రవేశ పరీక్షలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

- సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి



**సత్యవేడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :**పాలిటెక్నికల్ డిప్లమో కోర్సుల్లో ప్రవేశాల కోసం రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ నిర్వ హించనున్న 2024 పాలీసెట్ ప్రవేశ పరీక్షలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి పేర్కొన్నారు.మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు.ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభమై ఏప్రిల్ నాలుగో తేదీతో గడువు ముగుస్తుందని చెప్పారు.ఇందులో భాగంగానే సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో ఏప్రిల్ 27వ తేదీన పాలీసెట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.పాలీసెట్ ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని, విద్యార్థులందరికీ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిసిన వెంటనే ఏప్రిల్ ఒకటి నుంచి స్థానిక పాలిటెక్నికల్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు .దీంతో పాటు శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు అందరికి మెటీరియల్స్ కూడా అందిస్తామన్నారు.మరిన్ని వివరాల కోసం హెచ్టిటిపిఎస్& బిటిఈటి. ఏపీ. జిఓవి. ఐఎన్ వెబ్ సైట్ను సందర్శించాలన్నారు. పాలిటెక్నికల్ డిప్లమో కోర్సులు పూర్తి చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు అపారంగా ఉన్నాయన్నారు.అందువల్ల పదవ తరగతి పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు అందరూ సాంకేతిక విద్యాశాఖ నిర్వహిస్తున్న పాలిసెట్టి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.దీనికి సంబంధించి డాక్టర్ కృష్ణంరాజు(8179433557),లోకేశులు( 9492978378) మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

# గూడూరు టిడిపిలోకి క్యూ కడుతున్న వైసీపీ నేతలు



- గూడూరు టీడీపీలో చేరికల జోష్
- ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గూడూరు రాజకీయాలు హీట్ పుట్టిస్తున్న వైనం
- ఎవ్వరూ.. ఏ పార్టీలో ఉంటారో ప్రశ్నర్ధకంగా మారిన వైనం
- రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీనీ -విడటంతో రసవత్తరంగా మారిన రాజకీయాలు
- మార్చి 2న చంద్రబాబు నెల్లూరు కు రాక
- వీపీఆర్ కన్వెన్షన్‌లో ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు భారీ సమావేశం
- బాబు సమక్షంలో టిడిపిలో చేరనున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఆయన సతీమణి, టీటీడీ బోర్డు మెంబర్ ప్రశాంతి రెడ్డి
- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతులతో పాటు టిడిపిలోకి ప్రముఖులు
- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నీ కలిసిన తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లకూరు దశరధ రామిరెడ్డి
- వేమిరెడ్డి తో చిల్లకూరు దశరధ రామిరెడ్డి ఎంతో అనుబంధం
- వేమిరెడ్డి తో కలిసి టిడిపి లో చేరనున్న చిల్లకూరు దశరధ రామిరెడ్డి
- వైసీపీ పార్టీ అధ్యక్షులు నేదురుమల్లి చూపు వేంకటగిరి పైనే..
- గూడూరు నియోజకవర్గం లో వలసలు అడ్డుకొనేది ఎవరూ..?
- గూడూరు నియోజకవర్గం లో వైసీపీ భారీ నష్టం తప్పదా..?



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఎన్నికల వేళ ఏపీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయి. వైసీపీ కంచుకోట నెల్లూరు జిల్లాలో ఆసక్తి కర రాజకీయం మొదలైంది. జిల్లా వైసీపీ అధ్యక్షుడు..రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనా మా చేశారు. ఆ తరువాత చంద్రబాబుతో భేటీ అయ్యారు.చంద్రబాబు భేటీ తరువాత వైసీపీముఖ్య నేతలు టచ్ లోకి వెళ్లారు.నెల్లూరు జిల్లాలో తన అనుచర వర్గం, సన్నిహితులతో భేటీ ఏర్పాటు చేసి అందరిని టిడిపి లోకి ఆహ్వానించారు. ఈ ఆహ్వానం లో తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం, కోట మండలం, దొరువుకట్ట గ్రామానికి చెందిన ప్రముఖ ఆక్వా రైతు, తిరుపతి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి చిల్లకూరు దశరథ రామిరెడ్డి కూడ పిలుపు రావడం తో మంగళవారం నెల్లూరు లోని వేమిరెడ్డి స్వగృహం లో చిల్లకూరు దశరధ రామిరెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు.

**-వైసీపీ ప్రధాన కార్యదర్శి చిల్లకూరు దశరధ రామిరెడ్డి టిడిపి లోకి..?**

కోట మండలం, దొరువుకట్ట గ్రామానికి చెందిన ప్రముఖ ఆక్వా రైతు, తిరుపతి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి చిల్లకూరు దశరధ రామిరెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భేటీ కావడం తో కోట మండలం తీరా ప్రాంతాల్లో అలజడి మొదలయింది. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ముఖ్య అనచరులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి సుధీర్గంగా రాజకీయాల్లో చురుగ్గ పనిచేసారు.నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి మృతి తరువాత ఆయన తనయుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తో కొనసాగారు. కానీ రాంకుమార్ రెడ్డి చిల్లకూరు దశరథ రామిరెడ్డినీ పెద్దగా పట్టించుకోవడం లేదు,గుర్తింపు ఇవ్వడం లేదు అని పలులిలిఆరోపణలు ఉన్నాయి. దింతో కొన్నాళ్లు గా రాజకీయాలకు దూరంఅయ్యారు. వేమిరెడ్డి రెడ్డి పిలుపు తో ఒక్కసారి గా తెరపైకి వచ్చారు. మార్చి 2న చంద్రబాబు నాయుడుసమక్షంలో వేమిరెడ్డి దంపతులు తో కలిసి దశరధ రామిరెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకుంటారు అని సమాచారం? చూడాలి మరి!

**-గూడూరు నియోజకవర్గం నుండి వలసలు**

మార్చి 2న చంద్రబాబు నాయుడు నెల్లూరు కు వస్తున్న నేపథ్యంలో బాబు సమక్షంలో టిడిపిలో చేరనున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఆయన సతీమణి, టీటీడీ బోర్డు మెంబర్ ప్రశాంతి రెడ్డి లు బాబు సమక్షంలో టిడిపి లో చేరనున్న నేపథ్యంలో వారి తో పాటు వేమిరెడ్డి పిలుపు తో గూడూరు నియోజకవర్గం లోని కోట, వాకాడు, చిల్లకూరు, చిట్టమూరు, గూడూరు, గూడూరు రూరల్ లోని వైసీపీ నాయుకులు టిడిపి లో చేరనున్నట్లు సమాచారం?

**-గూడూరు నియోజకవర్గం లో వలసలు అడ్డుకొనే నేత ఎక్కడ**

గూడూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త గా మేరీగా మురళీధర్ కు బాధ్యతలు అప్పగించారు. గూడూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి గా పాశం సునీల్ కుమార్ ను అధిష్టానం ప్రకటించింది. గత కొద్దీ రోజులు గా వైసీపీ నీ వీడి గ్రామ స్థాయి నాయుకులు, కార్యకర్తలు పాశం సునీల్ కుమార్ సమక్షంలో టిడిపి లో చేరుతున్నారు. మేరీగా మురళీధర్ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. కానీ టిడిపి నుండి వైసీపీ లోకి నాయుకులు, కార్యకర్తలను చేర్చుకొనే విధంగా చర్యలు చేపట్టడం లేదు అని ఆరోపణలు ఉన్నాయి.తిరుపతి వైసీపీ అధ్యక్షులు నేదురు మల్లి రాం కుమార్ రెడ్డి చూపు అంత వేంకటగిరి పై పెట్టి సొంత నియోజకవర్గం గూడూరు పై ఫోకస్ పెట్టడం లేదు అని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే ఎంతోమంది వైసిపి నాయుకులు పార్టీ కార్యక్రమాలకు దూరం గా ఉన్న వారితో చర్చలు జరిపి సర్దు బాటు చేసిన దాఖలాలు లేవు. మర్చి రెండో తేదీ టిడిపి లోకి వెళ్లే వైసీపీ నాయుకులకు అడ్డు కట్ట వేసే పరిస్థితి కూడ కనిపించడం లేదు మరి వైసీపీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి మరి!

ప్రజాప్రశ్న
బుధవారం 28 ఫిబ్రవరి 2024

# సంగం బ్యారేజి వద్ద ఉద్రిక్తత...





- నెల్లూరు టూ సంగం బ్యారేజికి చేరుకున్న నారాయణ యువసేన
- మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనల మేరకు.. 50 టెంపోలలో సుమారు వెయ్యి మంది పయనం
- విషయం తెలుసుకుని బ్యారేజి గేట్లు మూసి వేసిన అధికారులు
- ప్రభుత్వం, అధికారుల తీరుపై మండిపడ్డ నారాయణ యువసేన నేతలు

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేపట్టిన డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రాజెక్టును గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ నారాయణ యువసేన నెల్లూరు టూ సంగం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ క్రమంలో మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు... నారాయణ యువసేన కృష్ణయాదవ్, యశ్వంత్‌రెడ్డి, లెకిన్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, అమర్, నాని, ముస్తక్, హే మంత్, మున్నా, శివా౨ెడ్డి, మిత్రబృందం ఆధ్వర్యం లో ఆధ్వర్యంలో భారీగా సంగం బ్యారేజి వద్దకు 50 టెంపోలలో సుమారు వెయ్యి మంది చేరుకున్నారు. అయి తే సంగం బ్యారేజి వద్ద గేట్లు మూసేసి ఉండడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. దీంతో సుమారు వెయ్యి మంది యువత సంగం బ్యారేజి వద్ద వేసి చూశారు. ఎంతసేపటికి అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో ప్రభుత్వతీరుపై భారీగా నిరసన చేపట్టారు. నెల్లూరు టూ సంగం బ్యారేజి కార్యక్రమాన్ని చేపడితే దాన్ని అడ్డుకునేలా అధికారులు గేట్లు మూసేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. సంగం బ్యారేజి వద్దకు నారాయణ యువసేన నాయకులు భారీగా చేరుకుని నిరసన చేపట్టారు. దీంతో సంగం బ్యారేజి వద్ద ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది. ఈ సందర్భంగా పలువురు నారాయణ యువసేన నేత లు మీడియాతో ఉద్రిక్తంగా మాట్లాడారు. సంగం బ్యారేజి నుంచి నెల్లూరుకు డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు పనులు టీడీపీ హయంలో 84 శాతం పూర్తి చేశారని, మిగిలిన 16 శాతం పనులు పూర్తి చేయలేకపోయిందని మండి పడ్డారు. టీడీపీ ప్రభుత్వహయాంలో చేసిన అభివృద్ధిని రోజుకొకటి లెక్కన చూపిస్తామని.... వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి ఒక్కటి అంటే ఒక్కటి చూపించాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి సూచనలతో 28 డివిజన్లకు సంబంధించి నారాయణ యువసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాశింకు గూడూరు టీడీపీ నాయకులు, కార్యకర్తలు బెస్ట్ విషెస్



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఎంపికైన సందర్భంగా గూడూరు రెండవ పట్టణం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు బిల్లు చెంచు రామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ మరియు ఎండి అబ్దుల్ రహీం ల ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు కలిసి ఆయనను పూలమాలలతో ,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారపక్షంలో ఉన్నా, ప్రతి పక్షం లో ఉన్నా, ప్రజాపక్షాన పని చేస్తూ గూడూరు నియోజకవర్గంలో గతంలో రెండు వేల కోట్ల పైగా నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశాడని స్థానికు డైన సునీల్ కుమార్ నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ గెలిచినా, ఓడినా ప్రజా సమస్య లపై స్పందించే ఏకైక నాయకుడిని, ఇట్లాంటి నాయకుడిని మరల ఎమ్మెల్యేగా గెలిపించు కుంటామని అభివృద్ధికి సంక్షేమానికి చిరునామా అయినా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురా మయ్య టిడిపి తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, గూడూరు నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎండి అబ్దుల్ రహీం, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి, మహిళా నేతలు సరస్వతమ్మ, సంపూర్ణమ్మ, పర్వీన్, సుమతి, నాయకులు పరమేశ్వర గౌడ్ సుధాకర్ రాజు , జనార్ధన్, నూనె వాసు, అన్నంగి సుధాకర్, కళ్యా ణ్, వినయ్, మోరా మురళి, , హరిబాబు, చాంద్ భాషా,చక్రవర్తి, చంద్రయ్య, ఆరీఫ్, బుజ్జా వెంకట సుబ్బయ్య, లల్లు ప్రసాద్ యాదవ్, రామయ్య , నాగభూషణం, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారతదేశంలోనే నెల్లూరుని..నెం.1 సిటీగా చేస్తా!



- నెల్లూరు నగరం 49,3 డివిజన్లలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ
- పొంగూరు గెలుపునకు ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లిం సోదరులు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** భారతదేశంలోనే నెల్లూరుని నెం.1 సిటీగా మారుస్తానని.. మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా...ఆయన నెల్లూరు నగరంలోని 49, 3 డివిజన్లలో పర్యటించారు. ముందుగా నారాయణకి తెలుగు తమ్ముళ్లు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్లలోని ఈద్గామిట్ట, సంతపేట, జాఫర్ సాహెబ్, ప్రశాంతి నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతీ ఇంటికెళ్లి ...తెలుగుదేశం ప్రభుత్వంలో తాను చేసిన అభివృద్ధిని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో... నారాయణ భారీ మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షి స్తూ...ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మాటాడారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభు త్వం అధికారం లోకి రావడం తథ్య మని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా నెల్లూరు లో పదికి పది స్థానాల ను టీడీపీయేన న్నారు. నేను అధికా రం లోకి రాగానే... ఫస్ట్ నెలూ రులో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే... బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ పర్యటనలో ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటిని కూడా పరిష్కరి స్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెండు డివిజన్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చి 9వ తేదీ జరగవలసిన లోకాదాలత్ 16కు వాయిదా

- కక్షిదారులందరూ ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాలి

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు స్థానిక న్యాయస్థానం నందు రేపు నెల 9వ తారీకు జరగాల్సిన జాతీయ లోకాదళత్ ను వచ్చేనెల16వ తేదీకి వాయిదా వేసినట్టు షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం పేర్కొన్నారు. వచ్చేనెల 8, 9 తేదీల్లో శివరాత్రి పర్వదినంతోపాటు సెలవు రావడంతో ఆ రోజు తలపెట్టిన లోక అదాలత్లో వాయిదా వేసి 16వ తారీకు నిర్వహిస్తున్నామని, ఇది కక్షిదారులందరూ గమనించి ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఏడవ అదనపు జిల్లా జడ్జ్ షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం తెలియజేశారు.

# పాశిం సునీల్ కుమార్‌ని కలిసిన అయ్యవారిపాలెం వైఎస్ఆర్సిపి నాయకులు




**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలోని పాశిం సునీల్ కుమార్ నివాసం నందు మర్యాదపూర్వకంగా అయ్యవారిపాలెం వైసిపి నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వారి మద్దతును తెలియచేశారు. పాశిం సునీల్ కుమార్ ను కలిసిన వారిలో అయ్యవారిపాలెం వైసీపీ నాయకులు రాజేష్ రెడ్డి,రవీంద్రారెడ్డి, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి, చలపతి, రాజశేఖర్ రెడ్డి వీరితోపాటు మేకనూరు మాజీ సర్పంచ్ టీడీపీ నాయకులు ఆమరేంద్ర మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జియో ఆఫీసులో చోరీయత్నం



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలోని హాస్పిటల్ రోడ్డు సంగీతం మొబైల్స్ మిద్దె పైన ఉన్న జియో ఆఫీస్ లో సోమవారం అర్ధరాత్రి చోరీయత్నం జరిగింది. ఒకటో పట్టణ ఎస్సై శ్రీహరి వివరాల మేరకు గుర్తు తెలియని వ్యక్తి రాత్రిపూట జియో ఆఫీస్ తలుపు పగలగొట్టి లోపలికి వెళ్లే ప్రయత్నిం చేశారని ఎంతకీ తలుపు తెరుచుసుకోకపోవడంతో పక్కనే నీళ్ల మోటార్ను అపహరించి వెళ్లే సమయంలో పోలీస్ జీవు చూసి మోటర్ అక్కడే వదిలేసి అక్కడి నుండి పరారయ్యాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# తిరుమల శ్రీ వారిని దర్శించుకున్న దేవులపల్లి అమర్



**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ మీడియా మరియు అంతర్ రాష్ట్ర వ్యవహారాల సలహాదారు దేవులపల్లి అమర్ మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రజాప్రశ్న
బుధవారం 28 ఫిబ్రవరి 2024

# గూడూరు ప్రజలు జర జాగ్రత్త



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు ఇందిరానగర్ లో గుర్తు తెలియని యువకుడు ఆందోళనకు గురిచేసేలా వ్యవహరించాడు దీంతో స్థానికులు ఆందోళన చెందారు. ఓ ఇంటిలో సాయంత్రం నేరుగా వెళ్లి కూర్చున్నాడు. హిందీ భాషలో మాట్లాడుతున్నారు. కత్తితో పొడుస్తాను అన్నట్లు సైగలు చేస్తున్నారు. దీంతో స్థానికులు ఆందోళనకు గురై పోలీసులకు సమాచారం అందించారు. ఇతనికి 19 సంవత్సరాల వయస్సు ఉండవచ్చని భావిస్తున్నారు. మతిస్థిమితం లేని కారణంగా ఇలా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఆ యువకుడుని పట్టుకున్న పోలీసులు రైలు ఎక్కించి గూడూరు దాటించారు. ఇలాంటి వారి విషయంలో స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్

**▶▶ 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**

**▶▶ అండగా ఉంటానని భరోసా**



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త నలిమేల వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే, గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తొందరగా నయమై బయటికి రావాలని ఆయన అభిప్రాయపడ్డారు.కోట మండలం:- చిట్టేడు గ్రామం నందు అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న పార్టీ కార్యకర్త నలిమేల వెంకటేశ్వర్లు మంగళవారం కలసి పరామర్శించి, 10000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణపట్నం చంద్ర శేఖర్, పసుపులేటి వేణు, చిట్టేటి నాగూరయ్య పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గూడూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్





**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చిట్టమూరు మండలంతిమ్మారెడ్డి వాగు గ్రామంలో పేట రవీంద్ర రెడ్డి - కస్తూరమ్మ కుమార్తె వివాహ నలుగు కార్యక్రమంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. వధువు నుఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, దువ్వూరు బాబు రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు..

# నారాయణ సార్‌నే గెలిపించుకుంటాం



**▶▶ 44, 46 డివిజన్లలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం**

**▶▶ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించిన డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర**

**▶▶ ప్రచారానికి వెళ్లినప్పుడు ప్రజలే తమకు భరోసా ఇస్తున్నారు**

**▶▶ టీడీపీ హయాంలో రూ.5 వేల కోట్లతో అభివృద్ధిపనులు**

**▶▶ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ పనులన్నీ నిలిపివేత**

**▶▶ రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం**

**▶▶ సైకిల్ గుర్తుపై ఓటేసి నారాయణను గెలిపించాలని కోరిన సింధూర**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతున్న నారాయణ సార్‌నే మేము గెలిపించుకుంటామని ప్రజలే తమకు భరోసా ఇస్తుండడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సిం ధూర అన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 44వ డివిజన్ పరిధిలోని శివప్రియ హెూటల్ పరిసరప్రాంతాల్లో, 46వ డివిజన్ పాతకూరగాయల మార్కెట్ సమీప ప్రాంతాల్లో ఆమె బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌కు విచ్చేసిన డాక్టర్ సింధూరకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలు కప్పి సత్కరించారు. చిన్నబజారులోని వినాయకుని వద్ద పూజలు చేసిన ఆమె ప్రచారాన్ని చేపట్టారు. ప్రతి వ్యాపార దుకాణానికి, ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ఈ దఫా జరగ నున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి నారాయణను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ఆయా డివిజన్ల పరిధిలోని ప్రజల వద్దకు వెళుతున్నప్పుడు విశేష స్పందన వస్తుం దన్నారు. నారాయణ వల్ల తాము అన్ని విధాలా లబ్ధి పొందామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. నారాయణ ఏదీ పట్టుకున్న బంగారమేనని వారు చెబుతున్నారన్నారు. గతంలో తెలియక మోసపోయి తప్పు చేశామని, ఈ సారి అలాంటి తప్పు మళ్లీ చేయబోమని ప్రజలే అంటున్నారని ఆమె చెప్పారు. నారా యణ మంత్రిగా ఉన్న సమయంలో సుమారు 5 వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయించారన్నారు. అయితే ఎన్నికలు రావడం వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఆగిపోయాయని తెలిపారు. ప్రజాధరణతో త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అందరు ఖచ్చితంగా సైకిల్ గుర్తుకు ఓటేసి నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరసా పయనం ఎట్టు...?

**▶▶ పార్టీలో ఉంటారా ...లేక పార్టీ మారుతారా?**

**▶▶ షాలినీ రత్నం అసమ్మతి గళం**

**▶▶ పార్టీ కోసం కష్టపడే వాళ్ళని గుర్తించాలన్న షాలినీ రత్నం**

**▶▶ సూళ్లూరుపేట టిడిపిలో వర్గపోరు**

**▶▶ సూళ్లూరుపేట తేదేపా లో రాజుకున్న అసమ్మతి అగ్గి ▶▶ స్వరం పెంచిన అసమ్మతి**

**▶▶ -తేదేపా లో బయటపడుతున్న ధిక్కార స్వరాలు**

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీలో తేదేపా లో బయటపడుతున్న ధిక్కార స్వరాలు,-స్వరం పెంచిన అసమ్మతి నేతలు ఇటీవల తెలుగుదేశం పార్టీ జనసేన కలిసి విడుదల చేసిన ఎమ్మెల్యేల అభ్యర్థుల లిస్టు విడుదల చేయడంతో సులూరుపేట తెలుగుదేశం పార్టీలో అసమతి దిక్కర స్వరాలు బయటపడుతున్నాయి. సూళ్లూరుపేట తేదేపా లో అసమ్మతి అగ్గి రాజుకుంది. ఏనాడూ పార్టీ కోసం పనిచేయని వ్యక్తికి ఎమ్మెల్యే సీటు ఇప్పించారంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అభ్యర్థిని మార్చాలని, పార్టీకోసం అహర్నిశలు శ్రమించే వారికి పార్టీ గుర్తించాలని మాజీమంత్రి పరసా వెంకటరత్నం కుమార్తె షాలినీ రత్నం కోరారు.పార్టీకోసం అహర్నిశలు శ్రమించే వారికి పార్టీ గుర్తించాలని మాజీమంత్రి పరసా వెంకటరత్నం కుమార్తె షాలినీ రత్నం తన కుటుంబానికి అన్యాయం జరిగిందంటూ అసమ్మతి గళం విప్పింది. సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో స్తబ్దుగా ఉన్న రాజకీయాల్లో ఒక్కసారిగా వేడెక్కాయి. పార్టీ అధిష్టానం అభ్యర్థిగా మాజీ ఎంపీ, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కుమార్తె నెలవల విజయశ్రీని ప్రకటించగానే వర్గపోరు ఒక్కసారిగా బహిర్గతమైంది. మాజీమంత్రి పరసా వెంకటరత్నం కుమార్తె షాలినీ రత్నం తన కుటుంబానికి అన్యాయం జరిగిందంటూ అసమ్మతి గళం విప్పింది. పార్టీకి 30 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ నమ్మకంగా పనిచేస్తే పార్టీ అధిష్టానం కనీసం తమ కుటుంబ సభ్యుల అభ్యర్థిత్వా న్ని పరిశీలనకు కూడా తీసుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేయడం పార్టీ వర్గాల్లో ఒక్కసారిగా అలజడి ప్రారంభమైంది. తెలుగు దేశం పార్టీలో చంద్రబాబునాయుడికి విధేయుడుగా పేరు తెచ్చుకొని 1994 నుంచి 2019 వరకు పార్టీ టికెట్ తెచ్చుకొని మూడుసార్లు గెలిచి, మూడుసార్లు ఓటమి చెంది, ఒక పర్యాయం మంత్రిగా పనిచేసిన పరసా వెంకటరత్నం తన గళం విప్పకుండానే తన ఎ కుమార్తె ద్వారా అసమ్మతి గళం వినిపించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని పార్టీ వర్గాల్లో చర్చ ప్రారంభమైంది. 1994, 1999లో సులభంగానే టికెట్ తెచ్చుకున్న పరసా అప్పటి వేనాటి వారి ఆశీస్సులు ఆయనకు తోడుగా ఉన్నాయి. 2004లో పెద్దఎత్తున బ్లోఅవుట్లాగా అసమ్మతి చోటుచేసుకున్నప్పటికీ వేనాటి వారి మద్ద తుతో టికెట్ తెచ్చుకున్నప్పటికీ పరాజయం పాలయ్యారు. 2009లో మళ్లీ టికెట్ తెచ్చుకొని గెలుపొందారు. 2014, 2019 ఎన్నికల్లో పోటీ చేసినా ఓటమి తప్పలేదు. 2019లో ఊహకు



అందని విధంగా సుమారు 62 వేల ఓట్లు తేడాతో ఓడిపోవడం పరసా వెంకటర త్నంకు పెద్ద మైనస్ గా చెప్పవచ్చు. ఆ ఎన్నికల్లో పార్టీని పూర్తిగా గాలికొదిలేశారని, పట్టించుకోకపోవ డంతోనే వైసీపీకి భారీ మెజార్టీ - సాధ్యమైందని చెప్పుకున్నారు. దీంతో నియోజకవర్గ ఇన్చార్జ్ పదవి నుంచి పరసాను తప్పించి నెలవల సుబ్రహ్మణ్యంను పార్టీ నియమిం చింది. అందుకు తగ్గట్టుగా పరసా కొంతకాలం పార్టీకి అంటీముట్ట నట్లుగా ఉంటూనే తిరిగి పుంజుకొని పార్టీ కార్యాక్రమాల్లో ముమ్మరంగానే పాల్గొంటూ వచ్చారు. దీంతో పరసాకు అధిష్టానం టికెట్ విషయంలో మొండిచేయి చూపింది. కనీసం తన కుటుంబ సభ్యులకైనా పార్టీ టికెట్ ఇవ్వాలని కోరినప్పటికీ అధిష్టానం పట్టించుకోకపోవడం విశేషం. ప్రస్తుత పరిస్థితుల్లో పరసా వెంకటరత్నం రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. పార్టీ విధేయుడంటూ పేరు తెచ్చుకున్న పరసా తన కుమార్తె అసమ్మతి గళాన్ని ఎందుకు అదుపు చేయలేకపోయాడని పార్టీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. ప్రస్తుతం పరసా దారెటు అనేది వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా సులూరుపేట తెదేపాలో నేతల రాజకీయం ఎలా అడుగులు వేస్తారు కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.